# కారంపూడిలో బాబు జగజ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు



**పెన్ పవర్ కారంపూడి జులై 6**

మండల కేంద్రమైన కారంపూడిలో ఆదివారం మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబు జగజ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు కారంపూడి మండల టీడీపీ ఎస్సి సెల్ నాయకులు కాల్వ. పేరయ్య, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పల్లెపోగు. బాబు, ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాత స్టేట్ బ్యాంక్ సెంటర్ లోని బాబు జగజ్జివాన్ రావ్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. బాబు జగజ్జివన్ రావ్ విగ్రహానికి కాల్వ. పేరయ్య, బాబు లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు జగజ్జివన్ రావ్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి. బాబు, సుంకర. దాసు, కాల్వ. రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**-తూనుగుంట్ల సాయిబాబా**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి వేమూరి శాసనసభ్యులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు ముందుగా భట్టిప్రోలు (రైలుపేట) గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.భట్టిప్రోలు మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయ వలసిందిగా సాయిబాబా కోరారు.

# పల్లెకోనలో అమ్మవారికి సారి సమర్పణ





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 6**

ఆషాడ మాస పర్వదినం సందర్భంగా భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో వేంచేసి యున్న పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం గ్రామ మాజీ అధ్యక్షులు రాయన ప్రసాదరావు ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక రామాలయం వద్ద నుండి అనేకమంది మహిళలు పాల్గొని సారే చీర పసుపు కుంకుమ లతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ కృష్ణ,మల్లోలు రాంబాబు,మల్లోలు ఆదిలక్ష్మి (ఒకటవ వార్డ్ మెంబర్ )పడమటి నాంచారయ్య, బెల్లంకొండ కోటేశ్వరరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# కోటప్పకొండ విశిష్టత, ఔన్నత్యం దెబ్బతినకుండా పర్యాటకాభివృద్ధి

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అనుసంధానం..అభివృద్ధి : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 06**

చిలకలూరిపేట : పవిత్ర శైవక్షేత్రమైన కోటప్పకొండ విశిష్టత... ఔన్నత్యం దెబ్బతినకుండా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రముఖపుణ్యక్షేత్రాన్ని.. కొండవీడుకోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నేది ప్రభుత్వ ఆలోచన అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం కొండపైన టీడీపీ నేత తేళ్ల సుధీర్ ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**టెంపుల్ టూరిజంలో భాగంగా..ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాల అనుసంధానం..:** ఆధ్యాత్మిక కేంద్రాలను .. సమీపంలోని పర్యాటక కేంద్రాలను కలుపుతూ... టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వముందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలకు దగ్గరలో పర్యాటకాభివృద్ధికి అవకాశమున్న ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా భక్తులతాకిడి కూడా పెరుగుతుందన్నారు. కొండవీడు కోట సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించాలని ఇప్పటికే కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొండపైన తాగునీరు.. మరుగుదొడ్లు.. వసతికేంద్రాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆలయ అధికారుల్ని ఆదేశించారు. కొండపై భద్రతావిధుల్లో ఉన్న డీఎస్పీతో మాట్లాడిన ప్రత్తిపాటి... రద్దీ వేళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దర్శనానికి వచ్చే ప్రముఖుల కోసం భక్తుల్ని ఇబ్బంది పెట్టవద్దని.. ప్రజల తర్వాతే ఎవరైనా అని ప్రత్తిపాటి డీఎస్పీకి స్పష్టంచేశారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావు 39వ వర్ధంతి





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 6**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఆదివారం నాడు డాక్టర్ బాబు జగజీవన్ రావు 39వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ఎస్ అధ్యక్షులు చింతిరాల వీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అవకాశాల కోసం దేశ చరిత్రను మార్చిన మహానాయకుడు డాక్టర్ జగజీవన్ రావు, స్వాతంత్ర సమరయోధుడిగా, దేశం యొక్క మొట్టమొదటి ఉప ప్రధాని, పది దశాబ్దాల కాలం కేంద్ర మంత్రిగా సేవలందించిన దళిత సామాజిక ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారని ఆయన కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పాలనా హక్కులను అనుభవించగలగడమే డాక్టర్ జగజీవన్ రావు కారణంగా సాధ్యమైంది. రాజ్యాంగాన్ని డా.బి.ఆర్. అంబేద్కర్ రచించగా, దాన్ని పార్లమెంటులో చట్టబద్ధం చేయించిన నేత జగజీవన్ రావు అని వీరయ్య మాదిగ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నా, రాజ్యాంగాన్ని చట్టంగా చేయాలని పరితపించి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించిన డాక్టర్ బాబు జగజీవన్ రావు త్యాగం ఎన్నటికీ మరువలేనిదని చెప్పారు. ఎస్సీ కాలనీల్లో ప్రతి గ్రామంలో జగజీవన్ రావు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఐక్యంగా రాజ్యాధికారాన్ని సాధించాలనే సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రమేష్ , మేడ పోతురాజు, ముప్పాళ్ళ పెదవు గురవయ్య, ఈపూరు మండల అధ్యక్షుడు బండారు సుధాకర ఎమ్మార్పీఎస్ఎస్, మండల నాయకులు తదితర కార్యకర్తలు, సమాజ సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశానికి కమ్యూనిస్టులు అవసరం

## 23న అద్దంకిలో జిల్లా రెండవ మహాసభ పట్టణంలో భారీ ర్యాలీ

## వందేళ్ళ చరిత్ర కలిగిన కమ్యునిస్టు పార్టీ నేటికీ ప్రజల మనస్సులో స్థానం సుస్థిరం

## కార్మికులు కర్షకులకు అండగా నిరంతరం పోరాటాలు సీపీఐతోనే సాధ్యం

**వేటపాలెం, పెన్ పవర్, జూలై 06**

గాంధీని చంపిన గాడ్సే కి గుడులు కట్టే బిజెపి పాలనలో దేశం ఉందని నేటి ఆధునిక భారతదేశానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా రెండవ మహా సభలకు ప్రారంభ సూచికగా వేటపాలెంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ,సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని అర్ ఎస్ ఎస్,బిజెపి గుండాలు దేశ భక్తి గురించి ప్రజలకు చెప్తున్నారని,స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ప్రజల పక్షాన నిలిచిన కమ్యూనిస్టుల అవసరం నేడు దేశానికి లేదంటున్నారని,కార్మికులు ఉన్న ప్రతి చోట సీపీఐ వుంటుందని అన్నారు. సీపీఐ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని,చట్ట సభలలో సీట్లు ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై భారత కమ్యునిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్మికుల రక్షణ కోసం పోరాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక నాలుగు కొడ్లుగా మార్చి కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఎన్నికలలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక నిరుద్యోగులను నిలువునా ముంచారని,ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగానికి విరుద్ధంగా తూట్లు పొడుస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బిజెపి తీవ్ర ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వ ఆస్తులను కార్పోరెట్లకు దోచిపెట్టటమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు.దేశంలో ఎన్నడు లేని విధంగా కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కులాలు మతాలుగా విడగొట్టి పాలిస్తున్నారని అన్నారు. కార్మికులు,కర్షకులు ఎక్కడైతే సమస్యలు ఎదుర్కొంటారో అక్కడ భారత కమ్యునిస్టు పార్టీ వుంటుందని అన్నారు. జులై 23వ తేదీన అద్దంకిలో జరిగే జిల్లా రెండవ మహా సభలకు చీరాల వేటపాలెం మండలాల నుంచి భారీ ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వంద ఏళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యునిస్టు పార్టీ బాపట్ల జిల్లా రెండవ మహా సభలలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవివి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీ హెచ్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం వేటపాలెం మండల నూతన కార్య దర్శివర్గ సభ్యులుగా వేటపాలెం శాఖ కార్యదర్శి నాయుడు భగవాన్ రెడ్డి,అక్కల నాగమణి,వలివేటి రాజశేఖర్, వేటపాలెం మండల కార్యదర్శి దోమ రాజా రెడ్డి,మండల కమిటీ సభ్యులు భగవాన్ రెడ్డి,నాగమణి,రాజారెడ్డి,రాజశేఖర్,వేంకటేశ్వర రెడ్డి ,విర్లంకమ్మ,భోగిరెడ్డి జనార్దన రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోల వీరాంజనేయులు, త్రిపురం కృష్ణ రెడ్డి కమ్యునిస్టు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

## నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



**విజయపురిసౌత్ జులై 06 (పెన్ పవర్)**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.ఆదివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తో కలిసి ఎంపీ లావు మాచర్ల మండలంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడవ మైలు,తాళ్లపల్లి,బైరవుని పాడు గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలన గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్,పంగులూరి అంజయ్య,పంగులూరి పుల్లయ్య,కుర్రి శివారెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను,బొల్లా వెంకటేశ్వర్లు, శేరెడ్డి గోపిరెడ్డి, బోయా గోపిరెడ్డి, పెద్దిరాజు,ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, సాంబశివరావు,రోహిత్,మధు,సైదారావు,వస్తుపూరి శ్రీ రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయపురిసౌత్ మాల మహానాడు అధ్యక్షునిగా కట్ట రాయప్ప నియామకం

## మాచర్ల నియోజకవర్గం ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు చింతమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీ నియామకం



**విజయపురిసౌత్, జూలై 06 (పెన్ పవర్)**

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు మాచర్ల మండలం విజయపురిసౌత్ మాలమహానాడు అధ్యక్షునిగా కట్ట రాయప్పను నియామకం చేసినట్లు నియోజకవర్గ మాల మహానాడు ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు చింతమళ్ళ శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఫిల్టర్ హౌస్ ఏరియాలో పలువురు మాల సంఘం పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి కట్ట రాయప్పను అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా చింతమళ్ళ చెన్నకేశవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతమళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక మాల మహానాడు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మాల మహానాడు స్థానిక అధ్యక్షుడు కట్ట రాయప్ప మాట్లాడుతూ స్థానికంగా అత్యధిక ఓట్ బ్యాంకు కలిగిన మాలలు ఇప్పటికీ అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. మాలల అభివృద్ధికి స్థానిక మాలలందరూ ఏకత్రాటిపైకి రావాలన్నారు. మాలల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ క్రమంలో పలువురు మాల సంఘీయులు కట్ట రాయప్పకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మాలమహానాడు సంఘం పెద్దలు పగిడిపల్లి విజయ్, తాడిమల్ల రాహుల్, రుద్రపాటి ధనుంజయ్, పత్తి రామచందర్, బుట్టి అక్కయ్య, జక్కి ప్రేమ్ కుమార్, చింతమళ్ళ యాకోబు, బండి వెంకటేశ్వర్లు, గొర్రె ముచ్చు ఆంజనేయులు, దార్ల రంజిత్ కుమార్, అందే రాంబాబు, కొండ కోటయ్య, మద్దు ముక్కంటి, పత్తి ఢిల్లీ, దాసరి కిషోర్ కుమార్ పలువురున్నారు.

